www.vaarthavedhikasurya.com

RNI: TGTEL/25/A0305

SCAN ME

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 19 | సోమవారం | 23, జూన్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

# నేడు కేబినెట్ భేటీ

- మధ్యాహ్నం 3గంటలకు సిఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన
- మంత్రివర్గ సమావేశం పంచాయతీ ఎన్నికలపై కీలక
- నిర్ణయం తీసుకునే అవకాశం చర్చకు రానున్న బనకచర్ల
- ప్రాజెక్టు, రాజీవ్ యువవికాసం



**హైదరాబాద్, 22 జూన్ (వార్త వేదిక సూర్య):** రా ష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సోమవారం జరిగే మంత్రివ ర్గ సమావేశంలో కీలక నిర్ణయం తీ సుకునే అవకాశం ఉంది. గ్రామ పం చాయతీ ఎన్నికలు, జిల్లా మండల పరిషత్ ఎన్నికల్లో వేటికి ముందుగా నిర్ణయించాలనే అంశంపై స్పష్టత రానున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు సచివాలంయలో మంత్రివర్గ సమావే శం జరుగనున్నది. ఈ సమావేశం లో రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించనున్నారు. స్థాని క సంస్థల ఎన్నికలు, బనకచర్ల ప్రా జెక్ట్, రాజీవ్ యువ వికాసం, రైతు భరోసా తదితర అంశాలపై చర్చించనున్నట్లు సమాచారం. కేబినెట్ స మావేశంలో జిల్లా పరిషత్, మండల పరిషత్, పంచాయతీ స్థాయిలో జరి గే ఎన్నికల షెడ్యూల్‌పై ప్రాథమిక చర్చ జరిగే అవకాశం ఉంది. తద్వా రా స్థానిక సంస్థల పాలనను మరిం త బలోపేతం చేయాలనే ప్రభుత్వ యోచిస్తున్నట్లు తెలిసింది. మంత్రివ ర్గ సమావేశం నిర్ణయాల ద్వారా ప్ర జల సంక్షేమానికి ఉపయోగపడే నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

**బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించనున్న కేబినెట్**

బనకచర్ల ప్రాజెక్టుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో చర్చించే అంశంపై కేబినెట్ భేటీ చర్చించనున్నట్లు తెలిసిం ది. ఇప్పటికే సిఎం రేవంత్ రెడ్డి ఈ విషయంలో స్పష్టత ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించిన విషయాలపై ఎపి సిఎం చంద్రబాబుతో చర్చలు జరిపేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సిఎం రేవంత్ రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే. తాము ఎవరితోనూ వివాదాలు కోరుకోవడం లేదని, అయితే తెలంగాణ హక్కులను మాత్రం వదులుకునే ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పారు. వివాదాలకు కాదు, పరిష్కారాలకు తాము సిద్ధం అని సిఎం పేర్కొన్న నేపథ్యంలో సోమవారం జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ అంశంపై చర్చించి.. ఆ తర్వాత ఎపి సిఎం చంద్రబాబును చర్చలకు ఆహ్వానించనున్నట్లు తెలిసింది. అదేవిధంగా కాళేశ్వరం ప్రాజెక్టు కేబినెట్ నిర్ణయం మేరకే జరిగిందని ఇటీవల కాళేశ్వరం కమిషన్ ముందు అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్‌తో పాటు మంత్రులు ఈటల రాజేందర్, హరీష్‌రావు విచారణ సందర్భంలో చెప్పిన నేపథ్యంలో కేబినెట్ తీర్మానాలు తమకు అందజేయాలని కోరుతూ జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ప్రభుత్వానికి లేఖ రాసింది.

ఈ నెల 30వ తేదీలోగా కమిషన్ అప్పటి కేబినెట్ తీర్మానాలు పంపిస్తామని సిఎం రేవంత్‌రెడ్డి ఇటీవల వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాళేశ్వరం కమిషన్‌కు అప్పటి కేబినెట్ తీర్మానాలు అందేసే అంశంపై మంత్రివర్గం సమావేశంలో చర్చించనున్నట్లు తెలిసింది.



## జూరాల మూడు గేట్లు ఎత్తివేత

**హైదరాబాద్, 22 జూన్ (వార్త వేదిక సూర్య):** ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. అధికారులు ఆదివారం సాయంత్రం 3 స్పిల్ వే గేట్లు ఎత్తివేసి నీటిని దిగువకు విడుదల చేశారు. జూరాల పూర్తిస్థాయి నీటి మట్టం 318.516 మీటర్లు కాగా ప్రస్తుత నీటి మట్టం 318.130 మీటర్లు ఉంది.

ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 9.657 టిఎంసిలకు గాను ప్రస్తుత నీటి నిల్వ 8.869 టిఎంసిలుగా నమోదైంది. ఇన్‌ఫ్లో 53 వేల క్యూసెక్కులు నమోదు కాగా దిగువకు శ్రీశైలం వైపు 12,303 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

# ఇండ్లు ఇవ్వకుండా ఓట్లు అడగం

## రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**నల్లగొండ, 22 జూన్ (వార్త వేదిక సూర్య):** రానున్న మూడున్నరేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించి తీరుతామని, లేకపోతే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగబోమని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. నల్లగొండ జిల్లా, నకిరేకల్ మినీ స్టేడియంలో స్థానిక ఎంఎల్ఎ వేముల వీరేశం ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపిక చేసిన 3,500 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ నాయకులు రప్పా రప్పా అంటూ ఫ్లెక్సీలు వేసుకుంటున్నారని, ఇది దేనికి సంకేతమని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శాంతిభద్రతలతో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని ఏం చేయాలనుకుంటున్నారని ప్రశ్నించారు. తమ ప్రభుత్వానికి శాంతి భద్రతల విషయంలో చిత్తశుద్ధి ఉందన్నారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రజలే వాళ్లకు బుద్ధి చెబుతారని అన్నారు.

మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. పేదోడి ఇంటికలను నెరవేర్చడమే ఇందిరమ్మ రాజ్యం, కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ముఖ్యమంత్రి సహచర మంత్రులు అందరం కలిసి ప్రణాళిక రూపొందించి ముందుకెళు న్నామని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో 93 వేలు ఇల్లు మొదలుపెట్టి 66 వేలు పూర్తి చేసి 30 వేలు మొండిగోడలు మిగిల్చిందన్నారు. ప్రతి ఎన్నికలు వచ్చినప్పుడు ప్రకటనలు, పబ్లిసిటీ తప్ప చేసింది శూన్యమని విమర్శించారు.

ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామని, ప్రతి నియోజక వర్గానికి 3,500 ఇండ్లు చొప్పున మంజూరు చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలను ఎంపిక చేస్తున్నామని తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పేద వాడి ఇంటి కలను నెరవేర్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. గత దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పిలుపునిచ్చిన గరీబీ హఠావోకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. భూమి ఉన్న ప్రతి వ్యక్తికి భూ భారతి చట్టం ఒక వరం అన్నారు.




ప్రభుత్వం ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిందని విమర్శించారు.

8 లక్షల 19 కోట్ల రూపాయలు అప్పు చేసిందని చెప్పారు. దానికి నెలకు రూ.6,500 కోట్లు అసలు, వడ్డీ కలిపి తాము బ్యాంకులకు చెల్లిస్తున్నామని తెలిపారు.. అప్పు ఉన్న మాట వాస్తవం. అప్పు పుట్టని మాట వాస్తవం..

అయినా ఎక్కడ కూడా తగ్గకుండా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో 8 లక్షల 60 వేల దరఖాస్తులు వచ్చాయని, ఆగస్టు 15 నాటికి వీటిలో న్యాయమైన వాటిని పరిష్కరించి రైతులకు స్వాతంత్ర్యాన్ని కల్పించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. నకిరేకల్ శాసనసభ్యుడు కోరిన విధంగా వారం రోజుల్లో రామన్నపేట, నకిరేకల్ తహసిల్దార్ కార్యాలయాలకు భవనాలను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ.. ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల జాబితా తయారుచేశామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మందుల సామేలు, శాసనమండలి మాజీ ఛైర్మన్ నేతి విద్యాసాగర్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్‌ఛార్జి అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమీత్, ఆర్‌డిఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జెడ్‌పి సిఒఒ శ్రీనివాసరావు, బిసి కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పూజార్ల శంబయ్య, నకిరేకల్ మున్సిపల్ ఛైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్, వ్యవసాయ కమిటీ మార్కెట్ ఛైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే సర్వీస్ రోడ్డును పూర్తి చేయాలి

## డ్రైనేజీ కాలువల నిర్మాణంలో నాణ్యతను పాటించాలి

**చౌటుప్పల్, జూన్ 22 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ పట్టణంలో జాతీయ రహదారికి ఇరువైపులా చేపట్టిన సర్వీసు రోడ్ల నిర్మాణం పనులను తక్షణమే పూర్తి చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. అసంపూర్తిగా ఉన్న సర్వీసు రోడ్ల నిర్మాణం పనులను, నాణ్యత లేకుండా నిర్మిస్తున్న డ్రైనేజీ కాలువలను బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ నాయకుల బృందం పరిశీలించింది. సర్వీస్ రోడ్ల వెంట ఉన్న వ్యాపారులను, చిరు వ్యాపారులను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ పనుల కోసం కేంద్రం రూ. 114 కోట్లు విడుదల చేసినప్పటికి పనులు ఆలస్యం అవుతున్నయన్నారు.

సంవత్సరం క్రితం మొదలైన సర్వీస్ రోడ్లు, సర్వీస్ రోడ్డు వెంట ఉన్న డ్రైన్ నిర్మాణం నాణ్యత లేకుండా నిర్మిస్తున్నారని సంబంధిత అధికారులకు పార్టీ ఆధ్వర్యంలో ఎన్నిసార్లు విన్నవించిన కదలిక లేదన్నారు. ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం ఆలస్యం కావడంతో సర్వీసు రోడ్ల ఇరుకుగా మారి అనేక ప్రమాదాలు జరిగి కొందరు క్షతగాత్రులుగా మిగిలారన్నారు. పట్టణంలోని రోడ్డులో ఉన్న చిరు వ్యాపారులు జీవనోపాధి కోల్పోవుచున్నారని, వారికి సంతలో ఉన్న స్థలాన్ని కేటాయించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం చౌటుప్పల్ మున్సిపాలిటీలో అధ్యాధునిక



దోబుగాట్ల నిర్మాణానికి కోటీ 50 లక్షలు, మినీ ఫంక్షన్ హాల్ క్లబ్ కు డి ఆర్ డి ఏ ద్వారా కోటి రూపాయలు, చౌటుప్పల్ నుండి సంగెం వరకు రోడ్డు విస్తరణకు 18 కోట్లు, పెద్ద కొండూరు గ్రామ పంచాయతీ, మల్కాపురం అంగన్వాడి కేంద్రం, జై కేసారం అంగన్వాడీ కేంద్రం, పీపల్ పహడ్ తదితర గ్రామాలలో స్కూల్ ప్రహరీ గోడల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, 63 పనులకు గాను జిల్లాకు 8 కోట్ల 47 లక్షలు విడుదల చేసిందన్నారు.మూడు సంవత్సరాల క్రితం సి ఎస్ ఆర్ పండ్ దివిస్ ద్వారా నాగులకుంట సుందరీకరణకు కోటి 30 లక్షలు కేటాయించగా అంతా అవినీతిమయం అయిందన్నారు.భారీవర్షాలు కురిస్తే చౌటుప్పల్ చెరువు నీరు వెళ్ల డానికి ప్రజా ప్రతినిధులు,అధికారులుదారి చూపలేకపోతు న్నారని, పైగా నీరు ప్రవహించే స్థలాలను తన అనుయా యులతో కబ్జా చేయించినారని బిజెపి నాయకులు ఆరో పించారు. తక్షణమే సమస్యలు పరిష్కారం చర్యలు తీసు కోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో నాయ కులు దూడల బిక్షం గౌడ్, రమణగోని శంకర్, కైరంకొండ అశోక్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేశం, పోలోజు శ్రీధర్ బాబు, ఆలే చిరంజీవి, రిక్కల సుధాకర్ రెడ్డి, దిండు భాస్కర్, ఉబ్బు బిక్షపతి, కట్ట కృష్ణ, పబ్బు వంశీ, యాస అశోక్ రెడ్డి, కడారి ఐలయ్య, గోషిక పురుషోత్తం, బుడ్డ సురేష్, గుండెబోయిన వేణు, ఉష్కాగుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## పాల సంఘం ఛైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

# ఆకుల లక్ష్మమ్మ అశోక్ ఏకగ్రీవంగా ఎన్నిక

**చౌటుప్పల్, జూన్ 22 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామంలో మదర్ డైరీ పాల ఉత్పత్తి దారుల సహకార సంగం ఎన్నిక ఆదివారం నిర్వహించారు, ఛైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆకుల లక్ష్మమ్మ అశోక్,డైరెక్టర్లుగా బందేల చంద్రమ్మ, కేశెట్టి సుజాత ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ చెన్నగోని అంజయ్య, దేవాలయ కమిటీ ఛైర్మన్ కుర్నాల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చేవెళ్లి శివకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడిగే ఆనంద్, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు బాతరాజు యాదయ్య, మాజీ పాల సంగం అధ్యక్షులు ఆకుల పద్మ, బీజేపీ నాయకులు రాధారపు సత్తయ్య, మల్లం రాములు, ఢిల్లీ మల్లారెడ్డి, ఆకుల శ్రీనివాస్, ఆకుల అశోక్, కేశెట్టి శ్రీను, బొగ్గుల ఇస్తారీ, బందెల చంద్రయ్య,బోడిగే ఆనంద్ తూర్పింటి శెంకర్, లోడే బిక్షం, చెన్నగోని వెంకటేష్,

తూర్పింటి యాదయ్య, పాల సంగం డైరెక్టర్లు వివిధ పార్టీల అధ్యక్షులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, పాల ఉత్పత్తి దారులు, కొనుగోలు దార్లు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# మోడీ పాలనలో వ్యవసాయ కార్మికులకు, పేదలకు, కౌలు రైతులకు రక్షణ లేదు

## మోడీ పాలనలో ఉపాధి హామీకి నిధుల కోత, కార్పొరేట్ శక్తులకు మోత

## మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జులై 9 సమ్మె

**నల్లగొండ,జూన్ 22 (వార్త వేదిక సూర్య):** మోడీ ఆర్థిక విధానాలవల్ల, వారి పాలనలో వ్యవసాయ కార్మికులు, పేదలు, కవులు రైతులు 60 వేల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని వారికి రక్షణ లేదని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య ఆరోపించారు. ఉపాధి హామీకి నిధులు కోత పెట్టి కార్పొరేట్ శక్తులకు మాత్రం పెద్ద ఎత్తున సబ్సిడీలు ప్రకటించారని విమర్శించారు. ఈ మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా వ్యవసాయ కూలీలు కార్మికులు రైతాంగము సంఘటితంగా. జూలై 9 సమ్మె జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం సుందరయ్య భవన్లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం



బాగుండాలంటే యోగ ఒకటే కాదని ప్రజలందరికీ తినడానికి పోషక హారము ఉండాలని, ప్రభుత్వం పౌష్టికమైన హారము అందించాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో పేదలకు పనిచేసి బతకడానికి పని దొరకడం లేదని సరైన హారం లేదని దీనితో అనేక మంది పేదలు అనారోగ్యాలకు గురై చనిపోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. వామపక్షాల పోరాట ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర మోడీ ప్రభుత్వం చేస్తుందని, గత సంవత్సరం దేశవ్యాప్తంగా 380 కోట్ల పని దినాలు ఉంటే ఈ సంవత్సరం 280 కోట్ల పరిధినాలకు కుదించారని అన్నారు. ఉపాధి హామీ ఎత్తివేతకు మోడీ చేస్తున్న కుట్రలను వ్యవసాయ కూలీలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రోజురోజుకు దేశంలో ప్రజలకు కొనుగోలు శక్తి పడిపోతుందని నిత్యవసర వస్తువుల వినియోగంలో 100 దేశాల కన్నా మన దేశం వెనుకబడి ఉన్నదని ఆవేదన వెలిబుచ్చారు. మోడీని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కొత్త కొత్త విధానాలతో మచ్చిక చేసుకుని భారత దేశ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీయాలని కుట్రలు చేస్తున్నారని అన్నారు. మతం పేరుతో జనం మోడీ ప్రభుత్వానికి అణిగి మణిగి ఉండాలని చూస్తున్నారని అన్నారు. నరేంద్ర మోడీ విధానాల వల్ల భారత రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి, లౌకిక తత్వానికి ప్రమాదం ఏర్పడిందని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా వామపక్షవాదులు, లౌకిక శక్తులు, ప్రజాతంత్ర వాదులు సంఘటితంగా ఐక్యంగా పోరాటాలను ఉధృతంగా కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ ఉపాధ్యక్షులు తేలకలపల్లి శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిటీ సభ్యులు సిరిశాల గిరి కుమార్, అశ్విని, దండంపెల్లి యాదయ్య, కృష్ణ, సర్దార్ అలీ, మారయ్య, చెరుపల్లి శివమ్మ, అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో

# సీసీ కెమెరాల పునరుద్ధరణ

**చౌటుప్పల్, జూన్ 22 (వార్తా వేదిక సూర్య):** ధర్మాజీగూడెం బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో




గ్రామంలో ఉన్నటువంటి సీసీ కెమెరాలు మరియు మనిటర్ టీవీ గత కొన్ని రోజులు గా పనిచేయడం లేదు అనే విషయాన్ని తెలుసుకుని బిజెపి గ్రామ శాఖ నిర్ణయం మేరకు గ్రామానికి సంబంధించినటు వంటి దుపెల్లి వీరేశం నరసమ్మ దంపతుల సహాయ సహకారాలతో పూర్తిగా రిపేరు చేయటం జరిగింది, ఈ సందర్భంగా దుపెల్లి వీరేశాన్ని గ్రామపంచాయతీ కార్యాలయం ముందు బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు పకీరు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు గుణిగంటి స్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి పిసాటి దామోదర్ రెడ్డి, నాయకులు జక్కల శ్రీశైలం, పగిల్లా లింగారెడ్డి, కొంత కృష్ణారెడ్డి, సురకంటి లింగారెడ్డి, వల్లబోతు యాదయ్య, అంబాల రాములు, ఏశవుని ఉషయ్య, పిసాటి నర్సిరెడ్డి, కొంతం సత్తిరెడ్డి, దుప్పెల్లి శ్రీకాంత్, గ్రామ కారోబార్ జంగం సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## సోమయ్య"ను పరామర్శించిన టిపిసిసి అధికార ప్రతినిధి రామ్మోహన్ రెడ్డి

**మోత్కూరు, జూన్ 22 (వార్తా వేదిక సూర్య):** మండలంలోని పాటిమట్ల గ్రామానికి చెందిన టిపిసిసి రాష్ట్ర నాయకులు చిరుమర్తి రాజు తండ్రి చిరుమర్తి సోమయ్య ఇటీవల తీవ్రంగా గాయపడి, సోమయ్య కూకట్‌పల్లిలో రాందేవ్ రావ్‌హాస్పిటల్ చికిత్స పొందుతున్నారు. చికిత్స పొందుతున్న సోమయ్యను టిపీసీసీ మీడియా కమ్యూనికేషన్ చైర్మన్, అధికార ప్రతినిధి సామ రామ్మోహన్ రెడ్డి ఆదివారం నాడు పరామర్శిం చారు. సోమయ్య ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. సోమయ్యకు మెరుగైన వైద్యం అందించాలని రామ్మోహన్ రెడ్డి వైద్యులకు సూచించారు. అనంతరం సోమయ్య కుటుంబ సభ్యులకు మాట్లాడి ధైర్యం చెప్పారు.



## పాటిమట్ల పాల సంఘం చైర్మన్‌గా లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి

**మోత్కూరు, జూన్ 22 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మండలం పాటిమట్లలో జరిగిన పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం సమావేశంలో అదే గ్రామానికి చెందిన మదర్ డైరీ డైరెక్టర్ అయ్యినటువంటి రచ్చ లక్ష్మీ



నర్సింహ్మారెడ్డి"ని పాటిమట్ల పాల ఉత్పత్తి దారుల సంఘానికి చైర్మన్‌గా 5వసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన చైర్మన్ లక్ష్మి నర్సింహ్మా రెడ్డి ఆదివారం విలేకరులకు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన పాల ఉత్పత్తిదారుల సంఘం సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.పాడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

## వివిధ పార్టీల నుంచి భా.జ.పా.లో చేరిక


**మోత్కూరు,జూన్ 22 (వార్తా వేదిక సూర్య):** మండలంలోని వాటిమట్ల గ్రామంలో వివిధ పార్టీ నుండి దొంద నర్సింహ్మా, దొంద అశోక్, దొంద మనీష్, నాగరాజు, రమేష్, స్వామి, రాములు, కోట యాదగిరి, ప్రవీణ్, స్వామి, మహేందర్ లు బా.జ.పా.నియోజవర్గ ఇంచార్జి




కడియం రామ చంద్రయ్య, జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి సమక్షంలో బా.జ.పా.లో చేరినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు గూదె మధుసూదన్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటారు.

## చీరకట్టు ఫంక్షన్‌కు హాజరైన కేఎచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి

**ఆత్మకూరు (ఎం), జూన్ 22 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పరిధిలో పల్లెపహాడ్ గ్రామానికి చెందిన గజ్జెల్లి జానీ కూతురి శారీ ఫంక్షన్ కు పిఎస్ గార్డెన్ లో హాజరైన రాష్ట్ర నాయకులు కెహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరదీప్ రెడ్డి వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బీసు చెందర్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు భాష బోయిన ఉప్పలయ్య, రైతు సమన్వయ సమితి యాస ఇంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు లగ్గాని రమేష్ గౌడ్, జిల్లా నాయకులు ఘనగాని మల్లేశం గౌడ్, ఆత్మకూరు మాజీ ఎంపీటీసీ యాస కవిత, జిల్లా కోఆర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి, సింగారం మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ మండల



ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకరయ్య, అబ్బ సాయిలు, నాతి మల్లికార్జున్, టిఆర్ఎస్వి సెక్రెటరీ జనరల్ గజ్జెల్లి మహేష్,గట్టు విశాల్, లోడ ప్రదీప్, పంజాల రాజు, ఎండి అహ్మద్, గజ్జెల్లి పరుశురాములు, తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి పండుగ తృతీయ వర్షికోత్సవంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు & పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి

**దేవరకొండ, జూన్ 22 (వార్త వేదిక సూర్య):** కొండమల్లేపల్లి మండల పరిధిలో పెండ్లిపాకల గ్రామంలో బొడ్రాయి పండుగ తృతీయ వార్షికోత్సవంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి గారు,వారితో మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, బోయేని శేఖర్ పాక అనిల్ ధోనియాలా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ పిల్లి నిర్మల్ తదితరులు పాల్గొన్నారు.



## మందకృష్ణ రాజీలేని పోరాటం వల్లనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

### ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగస్వామి మాదిగ



**చౌటుప్పల్, జూన్ 22 (వార్తా వేదిక సూర్య):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా రాజీలేని పోరాటం చేయడం వల్లనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత వచ్చిందని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయలింగస్వామి మాదిగ తెలిపారు. చౌటుప్పల్ మండలంలోని ఎస్ లింగోటం గ్రామంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బోయ లింగస్వామి మాదిగ మాట్లాడుతూ జులై 7 న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా చేసుకోవాలని అన్నారు. ప్రతి గ్రామంలో దండోరా జెండా ఆవిష్కరణలు చేయాలని, ప్రతి గ్రామంలో సభలు జరిపి ఉద్యమానికి తోడుగా ఉన్న అన్ని కులాల పెద్దలను సత్కరించాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నూతన గ్రామశాఖను ఎన్నుకున్నారు. ఎస్ లింగోటం ఎమ్మార్పీఎస్ నూతన గ్రామశాఖ అధ్యక్షునిగా చేగూరి శివకుమార్, ఉపాధ్యక్షుడిగా తూర్పింటి నవీన్ కూమార్, ప్రధాన కార్యదర్శిగా తూర్పిటి గణేష్, కార్యదర్శిగా పులిగిల్ల అనిల్, కోశాధికారిగా పిట్టల ఈశ్వర్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర గౌతమ్ మాదిగ, నాయకులు తూర్పింటి యాదయ్య, రాములు, బిక్షపతి, చేగూరి మల్లేష్, శ్రీను, పిట్టల భిక్షమయ్య, పులిగిల్ల లింగస్వామి, బిక్షపతి, బొగ్గుల ఇస్తారి, తూర్పింటి కిష్టయ్య, చేగురి నరసింహా, బండల నరసింహ, తూర్పుంటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో సిపిఎం రాజకీయ శిక్షణా తరగతులు

**రామన్నపేట, జూన్ 22(వార్తా వేదిక సూర్య):** అమెరికా యుద్దోన్మాదపు కాంక్షతో ప్రపంచ దేశాలను అల్లా కల్లోలం చేసేందుకు ప్రయత్నిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ తెలిపారు. స్థానిక జెపి ఫంక్షన్ హాల్ లో సిపిఎం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు జల్లెల పెంటయ్య అధ్యక్షతన మొదటి రోజు ప్రారంభం కావడం జరిగింది. ప్రారంభ సూచికంగా పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు పద్ధతి లింగయ్య ఆవిష్కరించగా,అనంతరం అమరవీరులకు జోహార్లు అర్పించారు.రాజకీయ శిక్షణ తరగతుల్లో ప్రారంభ ఉపన్యాసం చేస్తూ సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహాంగీర్ మాట్లాడుతూ అగ్రరాజ్యం అమెరికాప్రపంచంలో ఆయుధ సంపత్తితో ఆధిపత్యం చేస్తూ ఇజ్రాయిల్ వంటి దేశాలతో విశ్వ మానవ విధ్వంసానికి పాల్పడుతుందన్నారు. ట్రంప్ అధికారంలోకి వచ్చాక విచక్షణ లేకుండా మాట్లాడుతూ అంతర్జాతీయ సంబంధాలను దెబ్బ తీస్తున్నాడు.

తన ఆంక్షలు ధిక్కరిస్తూ నిలబడుతున్న ఇరాన్, పాలస్తీనాపై అమెరికా అండతో ఇజ్రాయిల్ ప్రభుత్వం సామాన్యులపై బాంబుల వర్షం కురిపిస్తుంది. భారత్ -పాకిస్తాన్ మధ్య జరిగే యుద్ధాన్ని సంబంధంలేని ట్రంప్ మాట్లాడి యుద్ధం నేనే ఆపానని చెప్పి మరోవైపు ఇతర దేశాలపై పైశాచికంగా వ్యవహరించడం సరైనది కాదన్నారు. అమెరికా యుద్దోన్మాదాన్ని,సామ్రాజ్యవాద కాంక్షను భారత దేశ ప్రజా స్వామిక వాదులు, అభ్యుదయ వాదులు ఖండించాలని అన్నారు. సిపిఎం కార్యకర్తలు ప్రస్తుత రాజకీయ పరిణామాలను అర్థం చేసుకొని గ్రామీణ స్థాయి ప్రజలకు వివరించాలని అన్నారు.






### మనుషుల మధ్య మత వైషమ్యాలు పెంచుతున్న బిజెపి

మనుషుల మధ్య మత వైశ్యమ్యాలు సృష్టించి విచ్చిన్నకర పాలన కొనసాగిస్తున్న బిజెపి విధానాలను సంఘటితంగా ఎదుర్కోవాలని సిపిఎం రాష్ట్ర నాయకులు బండారు రమేష్ అన్నారు. మతం–మతోన్మాదం అంశంపై మాట్లాడుతూ దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం మతం పేరుతో పరిపాలన కొనసాగిస్తూ భారత రాజ్యాంగ, ప్రజాస్వామిక విలు వల్ని దెబ్బతీస్తుంది అన్నారు. బిజెపి మత ఉన్మాదానికి వ్యతి రేకంగా యువత ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి,బోయిని ఆనంద్, కందుల హనుమంతు,కల్లూరి నగేష్, జంపాల అందాలు,మండల కమిటీ సభ్యులు గన్నెబోయిన విజయభాస్కర్, గొరిగె సోములు, బావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్,వేముల సైదులు, బొడిగె రజిత, అవనగంటి నగేష్, గాదె నరేందర్,పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటెపాక శివకుమార్, శాఖా కార్యదర్శులు పులిబిక్షం, తాళ్లపల్లి జితేందర్,కునూరు మల్లేశం, శానగొండ వెంకటేశ్వర్లు, గంగాదేవి మల్లేశం, గన్నబోయిన శ్రీనివాస్, నాగటి అంజయ్య, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు శానగొండ రాము, మెట్టు శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి మచ్చ లేకుండా దేశాన్ని సుస్థిర పాలన చేస్తున్న మోడీ ప్రభుత్వం

**మోత్కూరు, జూన్ 22 (వార్తా వేదిక సూర్య):** దేశంలో అవినీతి మచ్చ లేకుండా సుస్థిర పరిపాలన చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వమేనని భా.జ.పా. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జి కడియం రామచంద్రయ్య, సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రలత రెడ్డి లు అన్నారు. ఆదివారం నాడు భారత ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మండలపరిధిలోని పాటిమట్ల గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు గుదే మధుసూదన్ ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వ పాలన పనితీరుపై విజయ సంకల్ప సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమన్వయం చేసుకుంటూ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో రాష్ట్రాలను ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. తెలంగాణలో అధికార దాహంతో ప్రజలను అభివృద్ధికి దూరం చేస్తూ బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉచితాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల ముందు అనేక వాగ్దానాలను నేటికీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నా కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికలలో గుణపాఠం చెప్పడంతో పాటు, అదే రీతిలో భాజపా"ను ఆశీర్వదించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాటిమట్ల గ్రామ శాఖ అధ్యక్షులు బండ నర్సిరెడ్డి, జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, ఆండెం సుధాకర్ రెడ్డి ,భీమడి తిరుమల రెడ్డి, మండల ఉపాధ్యక్షులు లెల్లల బాల నర్సయ్య , రాదరపు మల్లేశం, ప్రధాన కార్యదర్శి వేముల దశరథ, మండల ఎస్సీ మోర్చా కొంపెల్లి గణేష్, కోశాధికారి కడమంచి సైదులు, కార్యదర్శి బత్తిని సతీష్, గ్రామ శాఖ అధ్యక్షులు ఇట్టబోయిన ఆంజనేయులు, నల్ల పోగుల వెంకన్న,కక్కరేను మల్లేష్, ముక్కాముల గణేష్, ఆళ్ల శివప్రసాద్,నిలిగొండ జయమ్మ మార్గం సుజాత, మహేశ్వరం నికిత, కల్పన, మహేష్ మచ్చ గిరి నరేష్ అజయ్, మత్స్యగిరి, కిరణ్ మౌలానా ,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యాశాఖలో అక్రమ డిప్యుటేషన్లు రద్దు చేయాలి




### టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్ రెడ్డి

**నల్లగొండ,జూన్ 22 (వార్త వేదిక సూర్య):** టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాస్ చారి గారి అధ్యక్షతన ఆఫీస్ బేరర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కొంతమంది ఉపాధ్యాయులు రాజకీయ నాయకుల అండదండలతో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ డిప్యూటేషన్లతో వెళుతున్నారు. వారు పీఏ పల్లి, అడవిదేవులపల్లి, చందూరు, గుడిపల్లి లాంటి మండలాల నుండి హైవే ప్రాంతాలైన కట్టంగూరు, నకిరేకల్లు, కేతపల్లి మండలాలకు అక్రమంగా డిప్యూటేషన్‌పై రావటం జరుగుతుంది. ఈ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలి. లేనట్లయితే జిల్లా విద్యాశాఖ కార్యాలయం ముందు పోరాట కార్యక్రమం నిర్వ హిస్తామని తెలిపారు. కొంతమంది ఉపాధ్యాయులు మ్యూచువల్ బదిలీలలో భాగంగా వారి ఇష్టంతో పీఏ పల్లి లాంటి మండలా లకు వచ్చి వారి పలుకుబడిన ఉపయోగించుకొని పట్టణ ప్రాంతాలకు దగ్గర ప్రదేశాలకు డిప్యూటేషన్ లపై వెళుతున్నారు .వాస్తవంగా వెనుకబడిన మారముల మండలాలకు ఉపాధ్యా యులు అవసరం ఉంది. అక్కడ ఆర్థికంగా, సామాజికంగా వెనకబడిన వర్గాల విద్యార్థులు అధికంగా ఉన్నారు. పిల్లల అవసరాలు చూడకుండా ఇలా అక్రమ డిప్రెషన్ ఇవ్వడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. విద్యార్థుల అవసరాలకు కాకుండా ఉపాధ్యాయుల వ్యక్తిగత అవసరాల కొరకు ఈ డిప్యూటేషన్లను ఉపయోగించు కుంటున్నారు. కావున ఇలా డిప్యూటేషన్‌పై వెళ్లిన వారిని వెంటనే వెనుకకు పిలిపించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి జి నాగమణి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, జిల్లా ఉపాధ్యక్షులు బి అరుణ, నర్రా శేఖర్ రెడ్డి, కోశాధికారి వడిత్య రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎడ్ల సైదులు, సిహెచ్ .అరుణ, జిల్లా కార్యదర్శులు సిహెచ్ రామలింగయ్య, గేర నరసింహ, ఎం శ్రీనివాసరెడ్డి, నలపరాజు వెంకన్న, పగిళ్ల సైదులు, కొమరాజు సైదులు, వై. యాదగిరి, చిన్న వెంకన్న, వేదశ్రీ, మురళయ్య, నరసింహమూర్తి, భాను ప్రకాష్, వరలక్ష్మి, ఎర్ర నాగుల సైదులు, రాగి రాకేష్, గిరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ రిలీఫ్‌ఫండ్ పేదలకు వరం లాంటిది..

**మోత్కూరు, జూన్ 22 (వార్తా వేదిక సూర్య):** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని డిసిసి ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు"లు అన్నారు. ఇటీవల వివిధ అనారోగ్య కారణాల వల్ల ఆసు



పత్రిలో చికిత్స పొందుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నిధుల కొరకు మోత్కూరు ,ముషిపట్ల గ్రామాలకు చెందిన వేముల లక్ష్మి, , మహమ్మద్ జానీ వట్టిపల్లి యాదగిరి , దరఖాస్తులు చేయగా రాష్ట్ర ప్రభుత్వం ఒక లక్ష ముప్పై ఐదు వేల రూపాయలను చెక్కుల రూపంలో మంజూరు చేసింది. మంజూరైన చెక్కులను వేముల లక్ష్మి 46,000 రూ..మహమ్మద్ జాన్బి 29,000 వేలు రూ ..వట్టిపల్లి యాదగిరి 60,000 వేల రూ.. చెక్కులను లబ్ధిదారులకు ఆదివారం నాడు సోమిరెడ్డి, ఆవిలిమల్లు"లు అందించారు. ఈ కార్యక్రమంలో ముశిపట్ల మాజీ సర్పంచ్ తండ సత్తయ్య,మహిళ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు అన్నెపు పద్మ, మండల కాంగ్రెస్ నాయకులు సూదగాని యాదగిరి గౌడ్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎం.డి. సమీర్, పట్టణ కాంగ్రెస్ నాయకులు కారుపోతుల వెంకన్న గౌడ్,పురుగుల నర్సింహ, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెంట నాగేష్,, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏరసానిపల్లి సందీప్,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు అవిశెట్టి కిరణ్, ఎన్ ఎస్ యు ఐ.రాష్ట్ర కార్యదర్శి బండారు ప్రశాంత్ రెడ్డి, గడ్డం లక్ష్మయ్య,అన్నెపు నర్సింహ,అంబటి లక్ష్మయ్య, ఎం.డి. ఖలీల్ ,బొమ్మగాని ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.


### శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 22/06/2025,** ఆదివారం


**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 65,60,477/-**

**శ్రీ స్వామి వారికి 3020 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 1,51,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 3,67,100/- |
| కైంకర్యములు | - | 5,100/- |
| సుప్రభాతం. | - | 28,200/- |
| బ్రేక్ దర్శనం. | - | 6,72,600/- |
| వ్రతాలు | - | 2,51,200/- |
| వాహన పూజలు | - | 29,400/- |
| VIP దర్శనం | - | 14,55,000/- |
| ప్రచారశాఖ | - | 30,195/- |
| పాతగుట్ట | - | 79,110/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 7,59,000/- |
| యాదఋషి నిలయం | - | 3,30,606/- |
| సువర్ణ పుష్పార్చన | - | 1,20,316/- |
| శివాలయం | - | 9000/- |
| శాశ్వత పూజలు | - | 17,500/- |
| పుష్కరిణి | - | 1,700/- |
| ప్రసాదవిక్రయం | - | 22,04,620/- |
| లాకర్స్ | - | 340/- |
| అన్నదానం | - | 43,490/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | Nill |
| ఇతరములు | - | 5000 |






## పాలకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమీక్షా సమావేశం


**తొర్రూర్, జూన్ 22 (వార్త వేదిక సూర్య):** తొర్రూరు మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు సమీక్షా సమావేశం ఏర్పాటుకు హాజరైన మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో మన పార్టీ విజయం దిశగా అందరు పని చేయాలి. ఈ మోసపూరిత కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చుకోలేక మొత్తం ఫెయిల్ అయింది. మనం



చేసిన అభివృద్ధి ని ప్రజల వద్దకి తీసుకెళ్లి వారికీ నిజాలు తెలియజేసే బాధ్యత ప్రతీ ఒక్కరు తీసుకోవాలి. నాట్లకి నాట్లకి మధ్యన రైతు బంధు వేసింది మన కెసిఆర్ గారు అయితే ఓట్లకి ఓట్లకి మధ్యన రైతు భరోసా వేసే ఈ కపట కాంగ్రెస్ మధ్యలో 2 సార్లు రైతు భరోసా ఎగగొట్టారు. ఈ విషయం రైతులకి అర్ధం అయ్యేలా చేయాలి. అని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో 6 మండలాల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సోషల్ మీడియా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయండి

### ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ రాసిన బీసీ నేత లింగంగౌడ్




**సికింద్రాబాద్, జూన్ 22 (వార్త వేదిక సూర్య):** గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలన్నిటిని విడుదల చేయాలని కోరుతూ ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి లేఖ రాసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కోర్సు పూర్తయిన విద్యార్థులు ఒరిజినల్ ధ్రువపత్రాల కోసం కళాశాలలకు వెళితే పూర్తి ఫీజులు చెల్లిస్తేనే ఒరిజినల్ ధృవపత్రాలు ఇస్తామని చెబుతున్నాయన్నారు.రెండు వేల కోట్లకు టోకెన్లు ఇచ్చి మరీ నిధులు విడుదల చేయకపోవడం సరికాదన్నారు. బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఫీజు రియంబర్స్మెంట్ మొత్తాన్ని చెల్లించి విద్యార్థులను ఆదుకోవాలని లింగంగౌడ్ కోరారు.

## ఘనంగా బిఆర్ఎస్ యువకులు సచిన్ జన్మదిన వేడుకలు


**సికింద్రాబాద్, జూన్ 22 (వార్త వేదిక సూర్య):** ఆదివారం బౌద్ధనగర్ డివిజన్ బిఆర్ఎస్ యువకులు సచిన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్



శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్, స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ తో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆయనకు శాలవతో ఘనంగా సత్కరించి స్వీట్లు తినిపించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మరి ఇంకా ఎన్నో ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు బెజ్జంకి రాజేష్, సాయి యాదవ్, సాయి ప్రసాద్, వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## శివం హిల్స్‌లో ఓపెన్ జిమ్, బోర్ పంపు సెట్ ప్రారంభించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్‌బి నగర్, జూన్ 22(వార్త వేదిక సూర్య):**
మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని శివం హిల్స్ లో నూతనంగా నిర్మించిన ఓపెన్ జిమ్ మరియు పక్కనే ఉన్న పార్క్ నందు నూతనంగా ఎర్పాటు చేసిన బోర్ మరియు పంపు సెట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమలు చేయడం



జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, జగదీష్ యాదవ్, యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, అనిల్ కుమార్, చంద్రా రెడ్డి, రామచంద్ర రెడ్డి, కుమార్, నర్సింహాగౌడ్, శ్రీకాంత్ మరియు కాలనీ వాసులు శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లింగారెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్స్ ఉదయాస్తమాన సేవలు ప్రశంసనీయం

**తొర్రూర్, జూన్ 22 (వార్త వేదిక సూర్య):**
వాసవి క్లబ్స్ ఉదయాస్తమాన సేవలు ప్రశంసనీయం అని గోల్డెన్ స్టార్ అడ్మినీ స్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ మాశెట్టి ఉపేందర్, బెస్ట్ ఆఫ్ హానర్ అయిత ప్రసాద్ లు అన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఆదేశం మేరకు ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ వాసవి సరస్వతి క్లబ్ వాసవి అన్నపూర్ణ సిల్వర్ స్టార్ క్లబ్ వాసవి కపుల్స్ క్లబ్ వాసవి చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు ఉచిత షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్ష శిబిరం, వీది వ్యాపారులకు గొడుగుల పంపిణీ, స్థానిక యతిరాజ రావు మెమోరియల్ పార్కులో పోలేపల్లి గ్రామంలో బీరప్ప నగర్ లో సిమెంట్ బెంచీల వితరణ పార్కులో వేయి లీటర్ల వాటర్ ట్యాంక్ బహూకరణతో పాటు 8 మంది వీర జవానులకు ముగ్గురు రైతులకు ఘనంగా పూలమాలలు శాలువాలతో సత్కరించారు.ముందుగా వాసవి మాత ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో సమావేశము లో అమరులైన సైనికులకు ఇటీవల పాల్గంలో మృతి చెందిన పౌరులకు ప్రపంచ శాంతిని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పేదవారికి సేవ చేయడం లో వాసవి




క్లబ్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలలో మన్ననలు పొందుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ బాధ్యులు ప్రొద్దుటూరు గౌరీ శంకర్ గోపారపు రామ ఉపేందర్ ఆర్సీలు మచ్చా సోమయ్య బిజ్జల అనిల్ కుమార్ సామరామూర్తి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మచ్చ సురేష్ చిదురాల రవి, లతో పాటు అశోక్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారులు చిదరాల నవీన్ కుమార్ ఇమ్మడి రాంబాబు గోపరపు నిరంజన్ అధ్యక్షురాలు చిదురాల గీత ప్రధాన కార్యదర్శి ఇమ్మడి గీత రాణి, ఇతర క్లబ్లో బాధ్యులు జయప్రకాష్ గుమ్మడవెల్లి శ్రవణ్ కుమార్. ఇల్లందుల శ్రీనివాస్. గందె వెంకటేష్ నిఖిల్ అఖిల్ పాల్గొనగా జవాన్లు సైనికులు కొండ్రెడ్డి దేవేందర్ రెడ్డి అంగడాల శ్రీనివాస్ ఉడారి యాకయ్య, ధరావత్ భాస్కర్ నాయక్ బర్మావత్ శ్రీను, ఏ . శ్రీనివాస్ కొండాపురం సైదులు ఆంగోత్ సోమన్న లు రైతులు తీసి అంజయ్య కాంతల సంపత్ రెడ్డి, గూగులోతు రమేష్ లకు ఆత్మీయ సత్కారం చేశారు.





# మహేశ్వరం మండలంలో కాంగ్రెస్‌కు మరో ఎదురుదెబ్బ

### మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన మర్యాద రాఘవేందర్ రెడ్డి

**మహేశ్వరం, జూన్ 22 (వార్త వేదిక సూర్య):**
మహేశ్వరం మండలం మనసాన్పల్లి గ్రామానికి చెందిన మర్యాద రాఘవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే, సబితా ఇంద్రారెడ్డి,సమక్షంలో ఆయన అనుచరులతో కలిసి బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు.

ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి, మాట్లాడుతూ, "ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు ప్రజల్లో తీవ్ర అసంతృప్తి కలిగిస్తున్నాయి. ముఖ్యమంత్రి మాటలకీ, హామీలకీ పొంతన లేకుండా పోయింది. ప్రజలు మళ్లీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, పరిపాలనను తలు చుకుంటూ కొనియాడుతున్నారు," అని పేర్కొన్నారు. నియోజక వర్గ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉండే నాయకత్వం అవసరం.

అలాంటి సామర్థ్యం, ప్రజానిక వాస్తవికత గల నాయకురాలు సబితా ఇంద్రారెడ్డి, మాత్రమే. ఆమె పట్ల గల నమ్మకంతో, ప్రజల పక్షాన పోరాడాలనే సంకల్పంతో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నాను," అని స్పష్టం చేశారు.ఈ చేరికతో మహేశ్వరం నియోజకవర్గంలో బిఆర్ఎస్ బలపడుతుండగా, కాంగ్రెస్ పార్టీకి ఇది మరొక పెద్ద ఎదురుదెబ్బగా చెప్పుకోవచ్చు.
ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు రాజు నాయక్,పండు యాదవ్, సమీర్, నవీన్, ఆదిల్,దితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ కాలనీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధి సమావేశం

### ఆదర్శ కాలనీలో దేవాలయ అభివృద్ధికి ముందడుగు

### అధ్యక్షులు సంగ్గి శెట్టి లక్ష్మణ్

**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 22 (వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్‌దేవ్ పల్లి డివిజన్ ఆదర్శ కాలనీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో ఆదివారం అధ్యక్షులు సంగ్గి శెట్టి లక్ష్మణ్ అధ్యక్షతన దేవాలయ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జమ-ఖర్చుల పట్టికకు ఆమోదం తెలుపబడింది.



వినాయక చవితి ఉత్సవాల ఏర్పాట్లపై చర్చ జరగగా, గతంలో గాలి దుమారంతో దెబ్బతిన్న గజస్తంభ శిఖరం పునఃస్థాపనపై కూడ సుదీర్ఘంగా చర్చించారు. ఆలయ అభివృద్ధి కోణంలో పలు అంశాలు తీసుకుని దాతలు ముందుకు రావాలని సభ్యులు కోరారు.

ఈ సమావేశంలో సలహాదారులు పున్న కృష్ణ, వాడిగాచర్ల మల్లేష్, ఏదిరే సత్యనారాయణలు పాల్గొన్నారు.

ఉపాధ్యక్షులు దశపతి రవి, ప్రధాన కార్యదర్శి ఏర్వ కుమారస్వామి, కార్యదర్శి అదేట్ల నరేష్, కోశాధికారి దస బాలరాజ్, సభ్యులు సగ్గం మహేష్, సాయి, నవీన్, అశోక్, యాదయ్య, రవి, ప్రవీణ్, ఆంజనేయులు, పంతులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

పున్న కృష్ణ, వాడిగాచర్ల మల్లేష్, ఏదిరే సత్య నారాయణలు పాల్గొన్నారు. ఉపాధ్యక్షులు దశపతి రవి, ప్రధాన కార్యదర్శి ఏర్వ కుమారస్వామి, కార్యదర్శి అదేట్ల నరేష్, కోశాధికారి దస బాలరాజ్, సభ్యులు సగ్గం మహేష్, మేకల సాయి కిషోర్ , కోట నవీన్, అశోక్, యాదయ్య, పెద్ద నెత్తుల రవి, దోర్నాల ప్రేమ్ కుమార్, కొంకర్తి ఆంజనేయులు, పంతులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఐక్యతకు వ్యతిరేకంగా ఉన్న కుల వ్యవస్థపై పోరాడాలి

### తప్పెట్ల స్కైలాబ్ బాబు కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**నల్లగొండ,జూన్ 22 (వార్త వేదిక సూర్య):**
సమాజంలో పేదల ఐక్యతకు వ్యతిరేకంగా కులవ్యవస్థ తీవ్ర రూపం దాల్చిందని, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుదామని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తపెట్ల స్కైలాబ్ బాబు అన్నారు. ఆదివారం రోజున కెవిపిఎస్ నల్లగొండ జిల్లా స్థాయి శిక్షణ తరగతుల కట్టంగూరు మండల కేంద్రంలోని వైవిఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగినవి. ఈ సందర్భంగా ప్రారంభ ఉపన్యాసం చేస్తూ స్కైలాబ్ బాబు మాట్లాడుతూ నిచ్చెన మెట్ల వ్యవస్థ ద్వారా కింది కులాలను పైకులాలను అత్యంత హీనమైన స్థితిలో చూస్తున్నారని కుల వ్యవస్థ వలన సమాజ అభివృద్ధికి ఆటంకంగా మారిందని అన్నారు. మనుషులను మనుషులుగా చూసి పరిస్థితులు లేవని తెలియజేశారు. దళితులు సామాజిక ఆర్థిక సమానత్వం కోసం అంటరానితనం పోవాలని ఆత్మగౌరవంగా జీవించాలని కుల నిర్మూలన ప్రధాన లక్ష్యంతో సంఘం ఏర్పడిందని అన్నారు దళితులు ఎదుర్కొంటున్న 56 రకాల వృక్షారూపాలను గుర్తించి వాటిపై అనేక సామాజిక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించామని తెలిపారు దళితులపై జరుగుతున్న దాడులు హత్యలు అత్యాచారాలు వివేక్ష రూపాలను అరికట్టడానికి ఎస్సీ ఎస్టీలకు ప్రత్యేక కమిషన్ ఉండాలని పోరాటాల నిర్వహించి ప్రభుత్వంతో ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయించిందినీ కెవిపిఎస్ అని అన్నారు. ఇటీవల కాలంలో దళితుల మైనారిటీల అభ్యుదయ శక్తులపై దాడులు దౌర్జన్యాలు హత్యలు రోజు రోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు దేశ సమైక్యతకు వేగాతం కలిగిస్తున్న మతోన్మాదాన్ని అనువాదాన్ని నిర్మూలించాలని




తెలిపారు.

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని కోరారు. దళితులకు సంక్షేమ పథకాలు పూర్తిగా నిలిపివేశారని అన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను నిర్వీర్యం చేశారని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఒక్క లబ్ధిదారునికి కూడా రుణం ఇచ్చే పరిస్థితి లేదని తెలిపారు. ఇండస్ట్రియల్ ద్వారా ఇచ్చే రుణాలను నిలిపివేశారని గత నాలుగు సంవత్సరాలుగా సబ్సిడీలు రావడం లేదని అన్నారు. నిరుద్యోగ యువకులకు సబ్సిడీ ద్వారా రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇల్లులేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



ఉపాది పనులు పేదలకు దొరకడం లేదని సరియగు కూలీ ఇవ్వడం లేదని కోరిన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టల్లో సమస్యలపై ఉద్యమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ వైద్యం ప్రజలకు అందుబాటులో లేదని ప్రభుత్వ దవాఖానాలలో సర్వేలు నిర్వహించి పేదలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందించడానికి పోరాడుతామని తెలిపారు.

ఈ శిక్షణా తరగ తులకు ప్రిన్సిపల్‌గా కొండేటి శ్రీను ఉన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెవిడాల పరుశరాములు,కోడి రెక్క రాధిక, జిల్లా ఉపాధ్యక్షులు ఒంటెపాక కృష్ణ,పెరిగే విజయకుమార్, గాదే నరసింహ, జిల్లా సహాయ కార్యదర్శిగా దైద శ్రీను, బొళ్ళు రవీంద్ర కుమార్, కోడి రెక్క మల్లన్న,పెరిక విజయ కుమార్,జిల్లా కమిటీ సభ్యులు దండు రవి, దైదా దేవయ్య, టాక్కేళ్లపల్లు శ్యామ్, వంగూరి శ్యామ్,బోల్లేపల్లి రవి, బొంగురాల వెంకన్న, చిలుమల రామస్వామి, దండు రవి, వంగూరి వెంకన్న, బొల్లంపల్లి రవి, తదితరులు పాల్గొన్నారు.

# కేజీబివి పాఠశాలకు మోటార్‌ను అందజేసిన కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్

**దేవరకొండ, జూన్ 22 (వార్త వేదిక సూర్య):**
కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మోటార్ లేక పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి సరళ గారి ద్వారా ఈరోజు ఉదయం సమాచారం తెలుసుకొని వెంటనే మోటార్ ను కస్తూరి ఫౌండేషన్ సభ్యులు శ్రీ పిన్నింటి నరేందర్ రెడ్డి ద్వారా పాఠశాల సిబ్బందికి అందజేసిన కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ ఈ సందర్భంగా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ మేము అడిగిన వెంటనే స్పందించి మోటార్ ఇప్పించిన కస్తూరి శ్రీ చరణ్‌కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి 25 కోట్లు కేటాయించాలి

### ఉద్యమకారులు కామ్రేడ్ రెబ్బాస్ రాములు

**రామన్నపేట,జూన్ 22(వార్తా వేదిక సూర్య):** రామన్నపేట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఏర్పడి 70 సంవత్సరాల చరిత్ర కలిగి ఉన్నది.ఈ ఆరోగ్య కేంద్రానికి 11 మండలాల గ్రామ ప్రజలు ఆరోగ్యరీత్యా వస్తూ ఉంటారు.నిత్యం ఔట్ పేషంట్స్ 500 మంది, గర్భిణీ స్త్రీలు 200 మందితో కలిపి సుమారు 700 లకు పైగా నిత్యం ఆరోగ్య కేంద్రానికి రావడం జరుగుతుంది.అలాంటి చరిత్ర కలిగిన హాస్పిటల్ ను సందర్శించిన ఉద్యమకారులు కామ్రేడ్ రెబ్బాస్ రాములు విలేకరులతో మాట్లాడుతూ ఈ హాస్పిటల్ ను 100 పడకల ఆసుపత్రిగా 2006 సంవత్సరంలో కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డిగారు ప్రకటించారని, అప్పటినుండి ఇప్పటి వరకు గేటు వద్ద ఏరియా హాస్పిటల్‌గా కనిపిస్తూ ,రికార్డులలో మాత్రం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా కొనసాగుతుందని, 100 పడకల హాస్పిటల్ కావాలని అనేక పోరాటాలు చేసినా కానీ గత ప్రభుత్వము, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మధ్యకాలంలో సుమారు 10 నెలల క్రితం అనేక పార్టీల వారు పోరాటాలు చేసి ఆరోగ్య శాఖామాత్యులకు స్థానిక ఎమ్మెల్యే ద్వారా సమాచారం అందజేసిన నిమ్మకు నీరెత్తినట్లుగా కనిపిస్తుందని, నకిరేకల్, చౌటుప్పల్ మండలాలలో 30 పడకల హాస్పిటల్ కు 20 సంవత్సరాల చరిత్ర లేదు కానీ, వంద పడక హాస్పిటల్ గా ప్రకటన చేసి బడ్జెట్ విడుదల చేసి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి. ఇంత చరిత్ర కలిగిన రామన్నపేట ఆరోగ్య కేంద్రం వెనకబడి పోతుంది. మొన్న శుక్రవారం రోజున ఉద్యమకారులు, ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడి స్థానిక సమస్యలను అందుబాటులో ఉన్న డాక్టర్లతో మాట్లాడామని, హాస్పిటల్ సిబ్బంది 22 మందికి గాను నలుగురు మాత్రమే పని చేస్తున్నారని, రామన్నపేట హాస్పిటల్ ఆవరణంలో ఉన్న చెట్ల ద్వారా వాటి వేర్లు పాత భవనం గోడలను ఛేదించి మరుగుదొడ్ల లోకి ప్రవేశించి డాక్టర్లు కూడా వెళ్లలేని పరిస్థితులతో కూడుకున్న సమస్య ఏర్పడింది.అందుకు కేంద్ర ప్రభుత్వం 5 కోట్ల 76 లక్షలు మంజూరు చేశామని ఒప్పుకున్న, రాష్ట్ర ప్రభుత్వం దానికి మిగతా ఖర్చులు పెట్టుకోమని కేంద్ర ప్రభుత్వం అడగగా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లేదని చెబుతుందని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం 25 కోట్లు నిధుల మంజూరు చేసి వంద పడకల హాస్పిటల్ గా ప్రకటించాలని తెలంగాణ ఉద్యమకారులుగా కోరుతున్నాము. అంతేకాకుండా రామన్నపేట ఏరియా హాస్పిటల్ కు నిధులు కేటాయించడమే కాకుండా రామన్నపేట మండలాన్ని నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించాలని, లేని పక్షంలో రెండు మూడు రోజులలో మండలంలోని అన్ని పార్టీల నాయకత్వంతో మరియు అన్ని గ్రామాల మాజీ సర్పంచులతో, ఎంపీటీసీ లతో కలిపి రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఉద్యమకారులు ఆధ్వర్యంలో జూలై మొదటి వారంలో పోరాటం సాగిస్తూ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు గంగపురం యాదయ్య, కందుల నరసింహ, పెండెం రవీందర్, నరసింహ చారి, ఇమామ్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.




## ఉచిత విద్య, వైద్యాన్ని అందించే ధైర్యం
# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందా..?

### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**వలిగొండ, జూన్ 22 (వార్తా వేదిక సూర్య):** దేశంలో, రాష్ట్రంలో పేదలకు ఉచిత విద్య, వైద్యం అందించే దమ్ము ధైర్యం పాలకులకు ఉందా అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. శనివారం రాత్రి మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో అమరజీవి వేముల మహేందర్ 4వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడుతూ సిపిఎం అధికారంలో ఉన్న కేరళ రాష్ట్రంలో ఉచిత వైద్యం, ఉచిత విద్య అందిస్తుందని దేశంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉచిత విద్యా, వైద్యాన్ని అందించగలవ అని ప్రశ్నించారు. దేశంలో, రాష్ట్రంలో పేదలు, వ్యవసాయ కార్మికులు, మధ్యతరగతి ప్రజలు విద్యా, వైద్యానికి వారి యొక్క సంపాదనలో 85 శాతం ఖర్చు చేస్తున్న పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. దీంతో వారు అప్పులు చేసి విద్య , వైద్యాన్ని పొందాల్సిన పరిస్థితి వస్తుందని, ప్రభుత్వం ప్రభుత్వ విద్య మరియు వైద్యాన్ని నామమాత్రంగా అమలు చేస్తూ ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు పెద్ద ఎత్తున సహకరిస్తున్నారని అన్నారు.పేదలు నాణ్యమైన విద్యను, వైద్యాన్ని ఎందుకు అందుకోలేకపోతున్నారో దీనికి కారకులు ఎవరో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మహేందర్ ప్రజా నాయకునిగా, ప్రజా ప్రతినిధిగా నిరంతరం ప్రజాసమస్యల కోసం పోరాటం చేసి అనేక పోరాటాలు నిర్వహించారని వారి స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండి జహంగీర్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, గణపతి రెడ్డి,నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి, వాకిటి వెంకటరెడ్డి, తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం, కళ్లెం సుదర్శన్ రెడ్డి, దొడ్డి బిక్షపతి, వేముల నాగరాజు, మారబోయిన నరసింహ,బుగ్గ అయిలయ్య, బుగ్గ చంద్ర మౌళి, పైళ్ళ వీరారెడ్డి, వడ్డమాని వెంకటయ్య, వడ్డెమాని మధు, బుగ్గ ఉదయ్,వేముల జ్యోతిబస్, తదితరులు పాల్గొన్నారు.




# కాచరాజు జయప్రకాష్ జీవితం నేటి యువతకు ఆదర్శం కావాలి

### - విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు అక్షింతల కృష్ణమూర్తి

**భువనగిరి, జూన్ 22 (వార్తా వేదిక సూర్య):** సాహిత్య, సామాజిక, ఆద్యాత్మిక కార్యకర్త కాచరాజు జయప్రకాష్ జీవితం నేటి యువతకు ఆదర్శం కావాలని విద్యావంతుల వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు అక్షింతల కృష్ణమూర్తి అన్నారు. ఆదివారం భువనగిరి లోని కాచరాజు మినీ కాన్ఫరెన్స్ హాల్లో కాచరాజు జయప్రకాష్ రెండవ వర్ధంతి సమావేశం బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకవరం రమేష్, కార్యదర్శి దానం రామేశ్వర్ రావుల అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశంలో కృష్ణమూర్తి మాట్లాడుతూ కాచరాజు జయప్రకాష్ ఉపాధ్యాయునిగా, సామాజిక కార్యకర్తగా, వివిధ ప్రజా సంఘాల నాయకునిగా, నిత్యం సభలు, సమావేశాలు, చైతన్య సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతులను చేసేవాడని ఆయన అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా ఆయన నిత్యం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించే వాడని ఆయన అన్నారు. కాచరాజు కుటుంబ సభ్యులు కాచరాజు జయప్రకాష్ పేరుతో ఒక సేవా సంస్థను ఏర్పాటు చేసి సేవాకార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు.

ఈ వర్ధంతి సమావేశంలో తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు పోచంపల్లి రమణారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు చందుపట్ల విశ్వేశ్వర్ రావు, బి జె పి సీనియర్ నాయకుడు చందుపట్ల వెంకటేశ్వర్ రావు, బి జె పి పట్టణ మాజీ అధ్యక్షులు పాదరాజు ఉమాశంకర్, ప్రముఖ సాహితీవేత్త పాలకుర్తి రాంమూర్తి, సామాజిక కార్యకర్తలు కొడారి వెంకటేష్, ఎస్కే హమీద్ పాషా, ఎస్.ముత్తి రెడ్డి, ఎన్ వి డి నాగేశ్వరరావు, చకిలం సురేందర్ రావు, చందుపట్ల రామ్మోహన్ రావు, కాచరాజు విజయలక్ష్మి, జ్యోతి, చందుపట్ల రజని, కాచరాజు మేనల్లుడు శ్రీకాంత్, మరియు కాచరాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం
# తీసుకురావాలి : జెర్రిపోతుల కుమార్

**ఆత్మకూరు (ఎం),జూన్ 22 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని తెలుగుదేశం పార్టీ ఆలేరు నియోజకవర్గ రాష్ట్ర పరిశీలకులు జెరిపోతుల కుమార్ పిలుపునివ్వడం జరిగింది.ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో జరిగినటువంటి తెలుగుదేశం మండల కమిటీ ఎన్నికల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించడం జరిగింది.మండల పార్టీ అధ్యక్షులుగా బొబ్బల పద్మా రెడ్డి ఉపాధ్యక్షులుగా పట్టూరి శంకర్ స్వామి ప్రధాన కార్యదర్శిగా సామ కృష్ణారెడ్డి కార్యనిర్వాహక కార్యదర్శులుగా సూదగాని గోవర్ధన్ నల్ల దయానందం సరగండ్ల వెంకటేష్ ముదసాని శంకరయ్య కార్యదర్శులుగా బత్తిని ఆగయ్య గజ్జల పవన్ కోశాధికారిగా ముదసాని దయాకర్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గం ఇంచార్జ్ రేగు బాల నర్సయ్య గుండాల మండల పార్టీ అధ్యక్షులు పోలాసు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# పల్లెర్ల గ్రామాన్ని సందర్శించిన కేఎచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి

### పలు బాధిత కుటుంబాలను పరామర్శ

**ఆత్మకూరు (ఎం), జూన్ 22 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేఎచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి పలు బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి మనోధైర్యం నింపారు. అనంతరం ద్విచక్రవాహనం ప్రమాదంలో గాయాలపాలైన మేడి ఆనంద్ ను పరామర్శించి 5000 రూపాయలను, ఎదుల్లా రఘుపతి రెడ్డి పరామర్శించి 5000 రూపాయలను వారికీ ఆర్థిక సహాయం అందజేశారు.అలాగే మంగ జానయ్య ఇటీవల కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పంచర్ షాపునీ సందర్శించారు. కొన్నిరోజుల క్రితం ద్విచక్ర వాహనం కారు ను ఢీకొట్టిన ప్రమాదంలో సాంగపక నవీన్ కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. మాదిగల కుల దైవం శ్రీ మాత రేణుక ఎల్లమ్మ దేవాలయంన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి,మాజీ సర్పంచ్లు భాషబోయిన ఉప్పలయ్య, లగ్గాని రమేష్ నాయిని నర్సింహా రెడ్డి, గానగాని మాధవి మల్లేష్, పల్లెర్ల మాజీ ఎంపీటీసీ మేడి లక్ష్మిరామ లక్ష్మయ్య, మహిళ విభాగం అధ్యక్షురాలు సోలిపురం అరుణ రెడ్డి,సింగారం మాజీ ఎంపీటీసీ పల్లెర్ల సత్యనారాయణ, జిల్లా బిఆరెస్వి కోఆర్డినేటర్ ప్రవీణ్ రెడ్డి,మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మేడి శ్రీనివాస్, నాయకులు అంబోజు నాగయ్య ,మంగ శ్రీనివాస్,నాతి మల్లికార్జున్, జన్నపాల శేఖర్,యాట మల్లేష్,దండు నవీన్,ఎండి హైమాద్,లోడి ప్రదీప్, ఉదేశ్, శశి, మధు, క్రాంతి, హరికిషన్, భాను, నవీన్, సూశాంత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.










## తాడిచెట్టు పైనుంచి జారిపడి
# గీత కార్మికుడికి గాయాలు

**రామన్నపేట, జూన్ 22(వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండలం పల్లివాడ గ్రామానికి చెందిన కంభంపాటి మచ్చగిరి తండ్రి బిక్షమయ్య వయస్సు 34 సంవత్సరాలు. రోజు మాదిరిగానే ఆదివారం తన వృత్తిలో భాగంగా తాడిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారిపడటంతో తీవ్ర గాయాలు అయినవి .స్థానికులు, కుటుంబ సభ్యులు రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా తన యొక్క ఎడమ చేతి విరగడంతోపాటు తీవ్ర గాయాలయ్యాయి. ప్రభుత్వం నేటికైనా సేఫ్టీమోగులు అందించాలని వైద్యానికి కావలసిన పూర్తిస్థాయి ఖర్చులు ప్రభుత్వం ఇవ్వాలని స్థానికుల గౌడ సంఘం నాయకులు కోరారు.

# నర్మదమ్మకు ఘన నివాళి

**వలిగొండ,జూన్ 22 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని మొగిలిపాకకు చెందిన యాస నర్మదమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై ఆదివారం మృతి చెందడంతో అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ముద్దసాని కిరణ్ రెడ్డి, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి, రవాణా శాఖ అధికారి యాస సురేందర్ రెడ్డి లు మృతదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి సత్తిరెడ్డి, మొగిలిపాక గోపాల్, భీమన బోయిన భిక్షపతి, శంకరయ్య,విష్ణు చారి,జడిగే సత్యరాములు,జక్క శ్రీనివాస్ రెడ్డి, పబ్బు ఎల్లయ్య, బీమనబోయిన మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు.




# ఆరూర్ పాల సంఘం చైర్మన్‌గా నిమ్మల స్వామి

**వలిగొండ, జూన్ 22(వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని అరూరు లో ఆదివారం నిర్వహించిన పాల సంఘం ఎన్నికలలో చైర్మన్ గా నిమ్మల స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషిచేస్తానని అన్నారు. సంఘం సభ్యుల సమస్యల పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టేడి జనార్దన్ రెడ్డి, బుర్ర శ్రీశైలం, మురళీధర్ రెడ్డి, రెబ్బసు సత్తయ్య, బండారు నరసింహారెడ్డి, చిలకమర్రి కనకాచారి, జినుకల దానయ్య, ఆవుల స్వామీ, బండి రవికుమార్, ఆవుల అంజయ్య, కోయగుర మధు, రెబ్బస్ సత్యనారాయణ, జకిడి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వర్షాలు పడాలని వరుణ దేవుని కోసం
# ఊరంతా ఒక్కటై...

**మోత్కూరు, జూన్ 22 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురం గ్రామంలో ఆదివారం నాడు వర్షాలు పడాలని వరుణి దేవుని కోసం ఊరు ప్రజలంతా ఒక్కటై ఓకే చోట చేరి వరుణి దేవునిపై కోడి మాయదొర కొంచెం వాన తేవా అంటూ ఆటలు ఆడుతూ పాటలు పాడారు.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**